క్లుప్తంగా

2న విశ్వకర్మ ట్రైనర్ల ఎంపిక

బాలాజీచెరువు: నగరంలోని బోట్‌క్లబ్ వెనుక ఉన్న ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రంలో డిసెంబర్ రెండున ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో ట్రైనర్ల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మైత్రి వన్ సంస్థ డైరెక్టర్ అనిల్ శుక్రవారం తెలిపారు. ఇంటర్మీడియెట్, అపైన విద్యార్హతలున్న 25 నుంచి 40 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మూడు రోజుల శిక్షణ అనంతరం నెలకు రూ.15 వేలు చెల్లిస్తామని చెప్పారు. ఎంపికైన వారు జిల్లాలో కేటాయించిన సెంటర్‌లో పని చేయాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 70757 04852 లేదా 70759 04852 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ముగిసిన ఫుట్‌బాల్ పోటీలు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): స్వామి అండ్ ఫ్రెండ్స్ ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో ఈ నెల 23 నుంచి జరుగుతున్న ఎస్ఎఫ్‌సీ సూపర్‌లీగ్ ఫుట్‌బాల్ పోటీలు శుక్రవారం సాయంత్రం ముగిశాయి. ముగింపునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఓఎన్‌జీసీ మేనేజర్ సునీల్‌కుమార్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో సిటీ ఫుట్‌బాల్ క్లబ్ విజేతగా, స్వామి అండ్ ఫ్రెండ్స్ ఫుట్‌బాల్ క్లబ్ రన్నర్స్‌గా నిలిచారు. బహుమతీ ప్రదాన కార్యక్రమంలో డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్ కుమార్, పీడీ రవికౌర్, టి.హరిష్, డీఎస్ఏ ఫుట్‌బాల్ కోచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

కాకినాడ

ఆనంద్ సినిమాస్:	కంగువా, మెకానిక్ రాకీ, అమరన్
దేవీ సీప్లెక్స్:	మెకానిక్ రాకీ, కంగువా
పద్మప్రియ:	లక్కీ భాస్కర్
శ్రీప్రియ:	జీబ్రా
సీలండ్స్–1:	అమరన్,
సీలండ్స్–2:	దేవకి నందన వాసుదేవ
సూర్య:	దేవకి నందన వాసుదేవ
సూర్య–2:	జీబ్రా
లక్ష్మి:	ఉద్వేగం
సత్యగౌరి:	సి 202
తిరుమల:	రోటీ కపడా రోమాన్స్

ఉల్లి.. అధరహో..!

- అమాంతం పెరిగిన ధర
- కిలో రూ.50 నుంచి రూ.80కి ఎగబాకిన వైనం
- గగ్గోలు పెడుతున్న కొనుగోలుదారులు
- సంక్రాంతి వరకూ ఇదే తీరంటున్న వ్యాపారులు



అమ్మకానికి సిద్ధంగా ఉంచిన ఉల్లిపాయలు

కాకినాడ సిటీ: ఉల్లి ధరలు ఆకాశన్నంటి కొనుగోలుదారులకు కన్నీళ్లు రప్పిస్తున్నాయి. ఇప్పటికే భారీగా పెరిగిన ధర దిగిరాకపోగా, వినియోగదారులు అంత వ్యయం భరించలేక విలవిల్లాడుతున్నారు. ఉల్లిపాయలు కొనుగోలు చేయాలంటేనే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మార్కెట్లో పది రోజుల క్రితం వరకు నాణ్యమైన ఉల్లి కిలో రూ 50 ఉన్న ధర ప్రస్తుతం రూ.80 పలుకుతోంది. మున్ముందు దీని ధర మరింత పెరగవచ్చని వ్యాపారులు అంటున్నారు. కర్నూలు, పూణె నుంచి ఉల్లి రవాణా లేకపోవడం, వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతో ఉల్లికి గిరాకీ ఏర్పడిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో ఉల్లికి డిమాండ్ ఏర్పడుతుందని మార్కెట్ వర్గాలు ప్రచారంతో కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు.

వారం రోజుల్లోనే..

కిలో ఉల్లి ధర వారం రోజుల్లో రూ.30కి పైగా పెరిగింది. ప్రధానంగా పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఉల్లి వినియోగం ఎక్కువగా ఉంది. ఏటా ఆగస్టు, సెప్టెంబర్ కాలంలో ఉల్లిపాయల ధరలకు రెక్కలు వస్తున్నాయి. జూలై నాటికి దేశంలోని మార్కెట్లలో ఉల్లి సరఫరా నిలిచిపోతోంది. ప్రధానంగా కర్నూలు, పూణెలో ఉల్లి సాగు తగ్గడం, వర్షాభావం వల్ల ఉల్లి ధర పెరగడానికి కారణమైతే, ఉల్లి వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను శాసించడం మరో కారణంగా చెప్పుకొంటున్నారు. దీంతో ఉల్లి కొనుగోలుకు మధ్యతరగతి, పేద ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

మార్కెట్‌లో కర్నూలు, షోలాపూర్ ఉల్లి

ఇప్పటికే కర్నూలు రకం కిలో ఉల్లి ధర మార్కెట్‌లో రూ.55 నుంచి రూ.60 విక్రయిస్తుండగా, తాజాగా అది రూ.80కి చేరింది. మహారాష్ట్ర నుంచి వచ్చే ఉల్లిపాయలు గ్రామాల్లో చిల్లర వర్తకులు రూ.80 నుంచి రూ.90 వరకు విక్రయిస్తున్నారు.

జనవరి తొలి వారంలో..

వరదల ప్రభావంతో ఉల్లి పంట దెబ్బతిందని, ప్రస్తుతం ఉల్లి పంట నాట్లు ప్రారంభమయ్యాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ నెలాఖరుకు కానీ, జనవరి తొలి వారంలో కానీ కొత్త ఉల్లిపాయలు మార్కెట్‌కు వచ్చే అవకాశం లేదని విశ్లేషిస్తున్నాయి. కర్నూలు ఉల్లిపాయలు ప్రస్తుత మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. షోలాపూర్‌కు చెందిన ఉల్లిపాయలు మార్కెట్‌లోకి కొద్దిగా దిగుమతి అవుతున్నాయి.

ధరను నియంత్రించాలి



పనుల్లేక జనం ఇబ్బందులు పడుతున్నారు. కూలీల చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితి ఏర్పడింది. మరోవైపు రోజు రోజుకూ పెరుగుతున్న ఉల్లిపాయలు, కూరగాయలు, నిత్యావసర ధరలతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ప్రభుత్వం నియంత్రించాలి.

– బొమ్మిడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్, ఉప్పలంక

అచీతూచీ కొంటున్నాం



ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దీంతో పాటు ఇతర కూరగాయల ధరలు కూడా ఆకాశాన్నంటాయి. ఉల్లి ధర రెట్టింపు కావడంతో ఆచీతూచీ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

– కర్రి మహాలక్ష్మి, తూరంగి

సమన్వయ లోపంతో..

పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖల మధ్య సమన్వయ లోపంతో ఉల్లిపాయలను అమ్మలేక చేతులెత్తేశాయని పలువురు వినియోదారులు మండిపడుతున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లిపాయలను కొనుగోలు చేసి, ప్రజలకు తక్కువ ధరకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. సంక్రాంతి నాటికి ఉల్లి ధర సాధారణ స్థాయికి వచ్చే అవకాశం ఉందని, అప్పటి వరకు అధిక ధరలు తప్పవని వ్యాపారులు చెబుతున్నారు.

విశ్వరూప అలంకరణలో సీతారామస్వామి



బోట్‌క్లబ్: రజిత చిన్న దశావతార అలంకార ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న సీతారామస్వామి విశ్వరూప అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి ఉదయం అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి

బాలాజీచెరువు: ఆదిత్య ఇన్నోవేషన్ సెంటర్‌లో నిర్వహించిన లోగో డిజైన్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థిని నురుకుర్తి శ్యామలకు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ కరుణ రూ.5 వేల నగదు బహుమతి అందజేశారు. ఉభయ గోదావరితో పాటు, కృష్ణా, విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. విద్యార్థిని శ్యామలను వైస్ ప్రిన్సిపాల్ నాగశ్రీకాంత్, అధ్యాపకులు అభినందించారు.

కమనీయం.. నీలకంఠుని తెప్పోత్సవం



సర్పవరం గ్రామంలోని కోనేరులో జరిగిన నీలకంఠేశ్వరస్వామి తెప్పోత్సవం

కాకినాడ రూరల్: సర్పవరం గ్రామంలోని భవాని సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయం(శివాలయం) వద్ద కోనేరులో స్వామివారి తెప్పోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. కార్తిక మాసాన్ని పురస్కరించుకుని సాయంత్రం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద కోనేరులో ఘనంగా తెప్పోత్సవంలో స్వామి వారు విహరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పలువురు మహిళలు కోనేరులో దీపాలు విడిచిపెట్టారు.

ఐ-బ్యాంక్ సేవలు విస్తృతం చేయాలి



ఐ-బ్యాంక్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్. చిత్రంలో క్లబ్ గవర్నర్లు

బాలాజీచెరువు: సమాజానికి ఎనలేని సేవలు అందిస్తున్న ఐ-బ్యాంక్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి, అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ అన్నారు. ఎస్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని బాదం బాలకృష్ణ ఐ-బ్యాంక్‌ను శుక్రవారం ఆయన సందర్శించి, ఐ=బ్యాంక్ సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ, ఉభయ గోదావరితో పాటు, విశాఖ జిల్లాలో అంధత్వ నివారణకు ఐ-బ్యాంక్ కృషి చేయడం ఆనందదాయకమన్నారు. గ్రామ స్థాయిలో నేత్రదానంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఐ-బ్యాంక్‌కు తన సహకారం ఉంటుందని, ట్రస్టీలు మరింత సమన్వయంతో సేవలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ-బ్యాంక్ ఫౌండర్ బాదం బాలకృష్ణ, ఈవీవీ ఈశ్వర్‌కుమార్, చిట్నీడి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ గవర్నర్లు, ఐ-బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకుళం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

ఆకట్టుకున్న బుర్రకథ



నేమాం గ్రామంలో బుర్రకథ ద్వారా అవగాహన కల్పిస్తున్న పవన్‌కుమార్ బృందం

కాకినాడ రూరల్: గెయిల్ ఇండియా లిమిటెడ్ పైపులైన్ విస్తరించి ఉన్న గ్రామాలలో సహజ వాయువు-భద్రతా నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళాకారుడు పవన్‌కుమార్ బృందం నిర్వహించిన బుర్రకథ ఆకట్టుకుంది. నేమాం గ్రామంలో శుక్రవారం పవన్‌కుమార్ బృందం మాక్ డ్రిల్ ప్రాంతంలో వేదికపై నుంచి గ్రామస్తులకు గ్యాస్ లైన్ లీకేజీ సంభవిస్తే వాటిల్లే ప్రమాదాలు, వాటి నుంచి రక్షణ తదితర వాటిపై అవగాహన కల్పించారు.

మరిడమ్మకు పూజలు

పెద్దాపురం: కోరిన కోర్కెలు నెరవేర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పాటు ,పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, చండీ హోమంతో పాటు, బంగారు పుష్పాలతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష్ణ	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్నెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బ్రహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

రిజిస్ట్రేషన్ శాఖలో అధికారులు

కాకినాడ జిల్లా పరిధిలో:ఉమ్మడి జిల్లా అధికారులు, కాకినాడ జిల్లా సబ్‌రిజిస్ట్రార్లు....

ఉమ్మడి జిల్లా డీఐజీ	బి.శివరామ్	(7093921397)
ఉమ్మడి జిల్లా మార్కెట్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్	జె.జయలక్ష్మి	(7093921417)
కాకినాడ జిల్లా రిజిస్ట్రార్	కె.ఆనందరావు	(7093921399)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1	ఆర్.వి .రామారావు	(7093921405)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-2	పి.ఎస్.వి.ఎస్.ఎస్.వీరభద్రరావు	(7093921406)
సర్పవరం సబ్‌రిజిస్ట్రార్	వి.శ్రీనివాస్	(7093921413)
జగ్గంపేట సబ్‌రిజిస్ట్రార్	సీహెచ్.రమేష్‌బాబు	(7093921404)
పెద్దాపురం సబ్‌రిజిస్ట్రార్	పి.విజయలక్ష్మి	(7093921408)
పత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్	వి.వి.డెనియల్	(7093921410)
సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్	బి.వి.వి సత్యనారాయణ	(7093921412)
పిఠాపురం సబ్‌రిజిస్ట్రార్	వి.రమాదేవి	(7093921409)
తాళ్లరేవు సబ్‌రిజిస్ట్రార్	పి.శారద	(7093921415)
తుని సబ్‌రిజిస్ట్రార్	టి.సుబ్బారెడ్డి	(7093921416)
కాకినాడ డీఐజీ కార్యాలయంకు సబ్‌రిజిస్ట్రార్	ఆర్.శ్రీనివాసరావు	(7093921398)
కాకినాడ మార్కెట్ అండ్ ఆడిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.శ్రీనివాస్	(9848453534)
కాకినాడ చిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.సునందశ్రీ	(7093921400)

తెలుగు భాష పరిరక్షణలో భాగస్వాములు కావాలి



ప్రతిభ చూపిన విద్యార్థులతో డాక్టర్ నాయుడు

బాలాజీచెరువు: ప్రతి ఒక్కరూ తెలుగు భాష పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆదిత్య కళాశాల ఏడీ డాక్టర్ బీఈవీఎల్ నాయుడు పిలుపునిచ్చారు. తెలుగు భాషపై విద్యార్థులు మరింత పట్టు సాధించాలనే ఉద్దేశంతో తెలుగు శాఖ ఆధ్వర్యంలో 600కి పైగా భాషా ప్రాజెక్టులు తయారు చేయించామన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మాతృభాషపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ నాయుడు మాట్లాడుతూ, విద్యార్థులు తమ గ్రామాలకు చెందిన గ్రామీణ విశేషాలతో పాటు, కవితలు, కథలు ఈ ప్రాజెక్టులో పొందుపరిచారన్నారు. ప్రాజెక్టుల వల్ల భాషాభివృద్ధితో పాటు, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయవచ్చని చెప్పారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులు హర్షిత, యశశ్విని, జ్యోస్నకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ టి.తేజేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌చార్జి మూర్తి పాల్గొన్నారు.

సామాజిక స్థలంలో అక్రమ నిర్మాణాలు ఆపాలి

సీపీఎం నేతల బృందం డిమాండ్



కాలనీలో అక్రమ కట్టడాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కాకినాడ సిటీ: తూరంగి పంచాయతీ పరిధిలోని అల్లూరి సీతారామరాజు కాలనీ సర్వే నంబర్ 217/26లో ఉన్న సామాజిక స్థలంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను ఆపాలంటూ సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం పార్టీ రూరల్ కమిటీ బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా పార్టీ రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు విలేకర్లతో మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న పార్క్, వాకింగ్ ట్రాక్ పనులు ఈ స్థలంలో జరుగుతుండగా, మరోవైపు దక్షిణంగా ఉన్న మిగిలిన సామాజిక స్థలంలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తక్షణం ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లి అజయ్‌కుమార్ మాట్లాడుతూ, బలహీనవర్గాలు నివసిస్తున్న ఈ కాలనీ దక్షిణ వైపు సామాజిక స్థలంలో భవిష్యత్తులో ఆధునిక సామాజిక భవనం నిర్మించే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. అధికారులు తక్షణం ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో పార్టీ నాయకులు తొట్టిపూడి రాజా, తటవర్తి సుబ్బారావు, రచ్చ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జైలు, జరిమానా

కాకినాడ లీగల్: మద్యం తాగి బైక్ నడిపిన కేసుల్లో నిందితులకు జైలు, జరిమానా విధిస్తూ కాకినాడ మూడో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.నరసింహారావు తీర్పు చెప్పారు. కాకినాడ ట్రాఫిక్-1, 2 స్టేషన్ల పరిధిలో పలువురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. నిందితులను శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా, ఎనిమిది మందికి రెండు రోజుల చొప్పున జైలు, ఐదుగురికి రూ.10 వేల వంతున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.